CPI ML

01-01-2023

డిజిటల్ సంచిక సంఖ్య: 31

# జనమార్గం

రెడ్ స్టార్ ఆంధ్రప్రదేశ్

www.cpimlredstarap.in

ఎడిటర్: కొల్లిపర వెంకటేశ్వర రావు




## ఈ సంచికలో:


1. పౌరసత్వ సవరణ చట్టాన్ని దొడ్డిదారిన అమలుకు పూనుకున్న మోడీ ప్రభుత్వం! - 3
2. ‘రాజకీయ అర్థశాస్త్రం’ పుస్తక ఆవిష్కరణ - 5
3. డార్విన్ తన అవసాన దశలో పశ్చాత్తాపం ప్రకటించాడా???? - రావిపూడి వెంకటాద్రి - 9
4. ఇక రాబోయే ఎన్నికలలో విజ్ఞతతో తేల్చుకోవలసింది ప్రజలే - 12
5. కామ్రేడ్ ఆమనగంటి నర్సిరెడ్డి ఆశయ సాధనలో ఉద్యమిద్దాం - ఆమనగంటి నర్సిరెడ్డి సంతాప సభ - 16
6. అర్ ఎస్ ఎస్ ఫాసిజానికి వ్యతరేకంగా సదస్సు - 18
7. మనువాద హిందుత్వ సైద్ధాంతిక ప్రాతిపదికను బట్టబయలు చేసి ఓడించండి! - 19
8. లిటిల్ జాదూ కపూర్ - 23


(మరిన్ని వార్తలు లోపలి పేజీలలో)

## జాతీయ ప్రధాన కార్యదర్శి



**కామ్రేడ్ పి జే జేమ్స్**

CPI (ML) REDSTAR అఖిల భారత ప్రధాన కార్యదర్శి

## ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యదర్శి



**కామ్రేడ్ కొల్లిపర వెంకటేశ్వర రావు**

CPI (ML) REDSTAR ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యదర్శి

CPI ML రెడ్ స్టార్ ఆంధ్రప్రదేశ్

## సంపాదక మండలి


**ఎడిటర్: కామ్రేడ్ కొల్లిపర వెంకటేశ్వర రావు**

**9392325652**

**కామ్రేడ్ మన్నవ హరిప్రసాద్**

**9346508846**

**mannavahariprasad@gmail.com**

**కామ్రేడ్ షేక్ మహమ్మద్ బాషా**

**9866730927**

## న్యూఢిల్లీ, డిసెంబర్ 20

## పౌరసత్వ సవరణ చట్టాన్ని దొడ్డిదారిన అమలుకు పూనుకున్న మోడీ ప్రభుత్వం! - పి జె జేమ్స్, ప్రధాన కార్యదర్శి సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్



Citizenship law not against minorities; protests based on falsehood: Modi | Business Standard News

మోడీ ప్రభుత్వ పాలన దొడ్డి దారిన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడం ప్రారంభించడంతో భారతదేశం లౌకిక దేశంగా మిగులుతుందా? అనేది యావత్ ప్రజానీకం ఆలోచించాలి.

3 దేశాల (పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మరియు బంగ్లాదేశ్) నుండి హిందువులు, సిక్కులు, పార్సీలు, క్రైస్తవులు, బౌద్ధులు మరియు జైనులు - కేవలం 6 ముస్లిమేతర వర్గాలకు భారతీయ పౌరసత్వ మార్గాన్ని తెరవడం ద్వారా ముస్లింలను మినహాయించి మోడీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఏఏ) పూర్తిగా మినహాయించి అమలు చేయడం ప్రారంభించింది.  అదే పంథాలో, ఐక్యరాజ్యసమితి (యు ఎన్) ప్రకారం, రోహింగ్యాలతో సహా ముస్లిం శరణార్థులను "అత్యంత పీడిత మైనారిటీ"గా గుర్తించి, వారిని బంగ్లాదేశ్‌కు పంపించడానికి తీవ్రమైన చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

వలసదారుల బస (ఉండటాన్ని)ను చట్టబద్ధం చేసిన 2015 పౌరసత్వ నిబంధనల సవరణ ప్రకారం మరియు వారి పాస్‌పోర్ట్‌ల గడువు ముగిసిన తర్వాత కూడా పాస్‌పోర్ట్ చట్టం మరియు విదేశీయుల చట్టంలోని నిబంధనల నుండి వారిని మినహాయించినట్లు పాలనా యంత్రాంగం ఈ చర్యను క్లెయిమ్ చేస్తూ పేర్కొన్నప్పటికీ, ఇది పాక్షిక అమలుతో సమానం.

పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) 2019 ప్రకారం చట్టవిరుద్ధమైన లేదా పత్రాలు లేని 6 ముస్లిమేతర మతాలకు ప్రత్యేకంగా పౌరసత్వాన్ని మంజూరు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.




ఈ విధంగా, పౌరసత్వ సవరణ చట్టాని (సిఏఏ)కి వ్యతిరేకంగా ప్రజలలో పెల్లుబుకుతున్న ఈ అసంతృప్తిని దృష్టిలో ఉంచుకున్నట్లైతే, ఏ క్షణంలోనైనా మంటలు పెనుమంటలుగా చెలరేగవచ్చు; పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) ఇంకా అమలులో లేదని ఒకవైపు పేర్కొంటూనే, మోడీ ప్రభుత్వం 2015 పౌరసత్వ సవరణ

నిబంధనల ముసుగులో ఇంకొక ప్రక్క వేగంగా దొడ్డి దారిన అమలు చేయడం ప్రారంభించింది అనటంలో సందేహం లేదు.



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్- భారతీయ జనతా పార్టీ తన అంతిమ లక్ష్యం హిందూ దేశం గా భారతదేశాన్ని మార్చటంలో భాగంగా, అటువంటి ఎత్తుగడలో భాగంగా ఇటీవలి కాలంలో ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని వారిపై హిందూత్వ దూషణల పరంపరతో పాటు ఈ హేయమైన చర్యను కూడా మనం అధ్యయనం చేయాలి.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు - లెనినిస్టు) రెడ్ స్టార్ దొడ్డి దారిన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయడాన్ని నిశ్చయంగా ఖండిస్తున్నది.

మరియు భారతదేశ లౌకిక స్వభావాన్ని పూర్తిగా దెబ్బతీసే ఈ నయాఫాసిస్ట్ చర్యను ప్రతిఘటించాలని మరియు ఓడించాలని ప్రగతిశీల-ప్రజాస్వామ్య శక్తులు, శ్రామిక ప్రజలు మరియు అణచివేతకు గురైన వారందరికీ పిలుపునిస్తున్నది.

పి జె జేమ్స్

జనరల్ సెక్రటరీ

సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్

20/12/2022.



తెలుగు స్వేచ్ఛానుసరణ:



మన్నవ హరిప్రసాద్,

మొబైల్ నెంబర్: 934650 8846,

email: mannavahariprasad@gmail.com

## 'రాజకీయ అర్థశాస్త్రం' పుస్తక ఆవిష్కరణ

డిసెంబరు 21న రాజకీయ అర్థశాస్త్రం పుస్తక ఆవిష్కరణ సభ షోయబుల్లా ఖాన్ హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో జరిగింది.




ఈ సభలో రాజకీయ అర్థశాస్త్ర పుస్తకాన్ని పరిచయం చేస్తూ నేను చేసిన ప్రసంగ పాఠాన్ని ఈ దిగువన ఇస్తున్నాము.

'రాజకీయ అర్థశాస్త్రం' పుస్తక ఆవిష్కరణ సభకు విచ్చేసిన మిత్రులందరికీ స్వాగతం. మేము ఇంతకు ముందు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం గురించీ, మార్క్సిస్టు సిద్ధాంతం గురించీ పుస్తకాలను ప్రచురించినా ప్రజలలోకి పెద్దగా తీసుకు వెళ్ళలేకపోయాం.

ఇటువంటి ఆవిష్కరణ సభల ద్వారా ప్రజలకు మా పుస్తకాల గురించి తెలుస్తుందనీ, ఆ విధంగా మా సాహిత్యం ప్రజలలోకి వెడుతుందనీ ఆశిస్తున్నాను.

ఇంగ్లీషులో ఈ పుస్తకం పేరు పొలిటికల్ ఎకానమీ టెక్స్ట్ బుక్ – రాజకీయ అర్థశాస్త్ర పాఠ్యగ్రంథం - అని ఉంటుంది.

ఈ పుస్తకం ప్రజలకు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీల సభ్యులకు, రాజకీయ అర్థశాస్త్రం గురించి ఒక పాఠ్య గ్రంధంగా ఉంటుంది అనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని తయారు చెయ్యడం జరిగింది.

ఇంగ్లీషులో ఈ పాఠ్యగ్రంథం రెండు భాగాలుగా ఉంది.

మొదటి భాగం ఆదిమ కమ్యూనిస్టు సమాజం నుండి గుత్త పెట్టుబడిదారీ విధాన దశ దాకా ఉంది. రెండో భాగం సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ గురించి వివరిస్తుంది. ఈ రెండు భాగాలూ కలిపి దాదాపు 1000 పేజీలు ఉంటుంది.

మొదటి భాగమే దాదాపు 600 పేజీల ఉన్న కారణంగా, మేము మొదటి భాగాన్ని రెండు భాగాలుగా ప్రచురిస్తున్నాము.

మా ప్రచురణ మొదటి భాగంలో – అంటే ఈ రోజు ఆవిష్కరించబడుతున్న భాగంలో - ఆదిమ కమ్యూనిస్టు సమాజం నుండి గుత్త పెట్టుబడిదారీ విధానానికి ముందున్న స్వేచ్ఛా పెట్టుబడిదారీ విధానం వరకూ ఉంటుంది.

రెండో భాగంలో గుత్త పెట్టుబడిదారీ విధానం గురించీ, సామ్రాజ్యవాదం గురించీ ఉంటుంది. ఈ రెండో భాగాన్ని కూడా మేము త్వరలోనే తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము.

ఈ రాజకీయ అర్థశాస్త్ర పాఠ్యగ్రంధానికి ఒక చరిత్ర ఉంది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ రాజకీయ అర్థశాస్త్రం గురించి ఒక పాఠ్యగ్రంధాన్ని తయారుచెయ్యాలని 1937లో నిర్ణయించింది.

ఈ పాఠ్యగ్రంథాన్ని 10 మంది ప్రముఖ ఆర్థిక శాస్త్ర వేత్తలతో కూడిన ఒక కమిటీ తయారు చేసింది. అనేక చర్చల తర్వాత, 1941 నాటికి ఒక చిత్తు ప్రతి తయారైంది.

కానీ, 1941లో జర్మనీ రష్యా మీద దాడి చెయ్యడంతో ప్రచురణ ఆగిపోయింది.

రెండో ప్రపంచ యుద్ధానంతరం 13 దేశాలతో ఒక సోషలిస్టు శిబిరం ఏర్పడింది. యుద్ధానంతరం ప్రపంచంలో సంభవించిన మార్పులను పరిగణనలోకి తీసుకుని పాఠ్యగ్రంథాన్ని సవరించవలసి వచ్చింది.

1951 నవంబరులో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఏర్పాటు చేసిన ఒక చర్చలో వందల మంది ఆర్థిక శాస్త్ర వేత్తలు పాల్గొని, చిత్తు ప్రతిని చర్చించి, తమ అభిప్రాయాలనూ, సూచనలనూ వెల్లడించారు.

ఆ సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని పాఠ్యగ్రంథాన్ని తయారు చెయ్యడం జరిగింది – అంటే ఈ పాఠ్యగ్రంథం వందలమంది ఆర్థిక శాస్త్రవేత్తల సమిష్టి కృషి అన్న మాట.

రాజకీయ అర్థశాస్త్ర పాఠ్య గ్రంథాన్ని తయారు చేసే విషయంలో స్టాలిన్ ఎంతో శ్రద్ధ చూపించాడు.

కమ్యూనిజం విజయానికి ఇది ఒక అవసరమనీ, ఈ పాఠ్యగ్రంథం లేకుంటే మన ప్రజలు దిగజారిపోతారనీ అతను హెచ్చరించాడు. ఈ పాఠ్య గ్రంథం గురించి సోవియట్ ఆర్థిక శాస్త్రవేత్తలతో 5 సార్లు చర్చించాడు.

ఎన్నో విలువైన సూచనలు చేశాడు. మొదటి భాగం పెద్దదైనందున ఈ చర్చల రికార్డును మేము రెండో భాగంలో ఇస్తున్నాము.

చిట్టచివరకు, 1954 మేలో, అంటే స్టాలిన్ మరణించిన ఒక సంవత్సరం తర్వాత, ఈ పాఠ్య గ్రంధాన్ని ప్రచురించడం జరిగింది.

అంటే ఈ పాఠ్యగ్రంథాన్ని తయారు చెయ్యడానికి దాదాపు 14 సంవత్సరాలు పట్టింది. ప్రస్తుత అనువాదం మాత్రం ఈ 1954 ప్రచురణ నుండి కాదు. అది లభ్యం కావడం లేదు. 1955 నాటి రెండో ప్రచురణ సి. పి. దత్, ఏండ్రూ రోత్ స్టీన్ లు సంపాకులుగా ఇంగ్లీషులోకి అనువదించబడింది. ఈ రోజు ఆవిష్కరించబడుతున్న మా పుస్తకం ఈ రెండో ప్రచురణకు అనువాదం.

ఈ రెండు ప్రచురణల గురించి ఇక్కడ ఇంత వివరంగా ఎందుకు చెబుతున్నానంటే – 1953 మార్చిలో స్టాలిన్ మరణించిన తక్షణమే సోవియట్ యూనియన్ రాజకీయాలలో, ఆర్థిక వ్యవస్థలో ఎన్నో మార్పులు జరిగాయి.

1954లో ప్రచురించబడిన పాఠ్యగ్రంథం స్టాలిన్ కాలం నాటి కేంద్ర కమిటీ ఆమోదించిన పాఠ్యగ్రంథమో, లేక కృశ్చేవ్ రివిజనిస్టు భావాలను ప్రతిబింబించిన పాఠ్యగ్రంథమో మనకు తెలియదు.

కృశ్చేవ్ యుగంలో సోవియట్ యూనియన్ లో సంభవించిన మార్పులను ప్రతిబింబిస్తూ 1955 ప్రచురణలో కొంత రివిజనిజం చోటు చేసుకుంది.

1956లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20వ కాంగ్రెసు ఆమోదించిన శాంతియుత సహజీవనం, శాంతియుత పోటీ, శాంతియుత

పరివర్తన లాంటి రివిజనిస్టు సూత్రీకరణల ఛాయలను మనం ఈ ప్రచురణలో చూడవచ్చు. అయినా కానీ, రాజకీయ అర్థశాస్త్ర మౌలిక నిర్మాణాన్ని అర్థం చేసుకోవడానికి ఈ పాఠ్యగ్రంథం చాలా ఉపయోగపడుతుంది.

1953 తర్వాత ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ వెలువడిన అనేక మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్ర గ్రంథాలకు ఈ పాఠ్యగ్రంథం మాతృకలాగా కనుపిస్తుంది.

నేడు మన దేశం అదానీ, అంబానీ లాంటి కొద్ది మంది గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో చిక్కుకున్నట్లు మనకు స్పష్టంగా కనుపిస్తోంది. ఒక పక్క వారి సంపద అంతులేకుండా పెరుగుతుంటే మరో పక్క శ్రామిక ప్రజల జీవన ప్రమాణాలు పడిపోవడం కూడా మనం చూస్తున్నాం.

పెట్టుబడిదారీ విధానం పెట్టుబడిదారులకు ప్రజాస్వామ్యమూ, శ్రామిక వర్గం మీద నియంతృత్వమూ అని మనందరకూ తెలుసు.

కానీ, పెట్టుబడిదారీ విధానాన్ని - స్వేచ్ఛా పోటీ ఉన్న పెట్టుబడిదారీ విధానంగానూ, గుత్త పెట్టుబడిదారీ విధానంగానూ మనం చూసినప్పుడు, ఈ రెండు విధానాల మధ్య ఒక తేడా మనకు కనుపిస్తుంది.

స్వేచ్ఛా పోటీ పెట్టుబడిదారీ విధానంలో ఆ విధానానికి అనుగుణంగా పరిమితమైన బూర్జువా ప్రజాస్వామ్యం ఉన్న ఒక రాజకీయ ఉపరితలం ఉంటుంది.

గుత్తాధిపత్య దశలో బూర్జువా ప్రభుత్వాల స్వదేశీ, విదేశీ విధానాలు ఈ పరిమిత ప్రజాస్వామ్యాన్నుంచి రాజకీయ అభివృద్ధి నిరోధకతకు మారడం మనం గమనిస్తాం. ఎందుకంటే గుత్త పెట్టుబడిదారీ విధానంలో అంతర్గతంగా రాజకీయ అభివృద్ధి నిరోధకత ఉంటుంది.

ఈ రాజకీయ అభివృద్ధి నిరోధకతకు ఏ ఒక్క రాజకీయ పార్టీనో కారణంగా చూపించి ఆ పార్టీని అధికారాన్నుంచి దించితే, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించవచ్చు అని భావించడం తప్పు.

మార్క్సిస్టు విశ్లేషణ ప్రధానంగా ఆర్థిక రంగంలో జరుగుతున్న మార్పులను అధ్యయనం చెయ్యడంతో ప్రారంభం కావాలి.

ఆర్థిక రంగంలో సంభవిస్తున్న మార్పులు రాజకీయ రంగాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నదీ, తిరిగి ఈ రాజకీయ రంగం ఆర్థిక రంగాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నదీ అధ్యయనం చెయ్యాలి.

నేడు ప్రజల ప్రాథమిక హక్కులు వరసగా అతిక్రమించబడడానికీ, నియంతృత్వ ధోరణులు పెరగడానికీ కారణం రోజు రోజుకు బలపడుతున్న గుత్త పెట్టుబడిదారీ విధానమే కానీ ఏ ఒక్క బూర్జువా పార్టీయో కాదు.

అనుకూల పరిస్థితులలో ఒక బూర్జువా పార్టీ ఆ విధానాన్ని చాలా దూకుడుగా ముందుకు తీసుకు వెడుతుండవచ్చు. అంతగా అనుకూలం కాని పరిస్థితులలో మరొక బూర్జువా పార్టీ మెల్లగా మార్పులు చెయ్యవచ్చు. కానీ, ఈ పార్టీల వెనుక నుండి నడిపించే శక్తి గుత్త పెట్టుబడిదారీ విధానమే అన్న సంగతి మనం మరిచిపోకూడదు.

కాసు గల వాడే రాజు, అన్నాడు సుమతీ శతక కారుడు. ధనం తన శక్తిని అత్యంత నగ్నంగా ప్రదర్శించడం ఎన్నికలలో మనం చూస్తున్నాం.

ఓటు వెనుక నోటు సమాజాన్ని శాసిస్తూ ఉంటుంది. ఐదేళ్ళకొకసారి ప్రజలు వేసే కాగితపు ముక్క కాదు వారి భవిష్యత్తును నిర్ణయించేది, కాసు నిర్ణయిస్తుంది. పార్లమెంటులో ఉన్నా లేకపోయినా రాజ్యమేలేవాడు కాసుగలవాడే.

ఈ ధనస్వామ్యంలో ప్రచార సాధనాలు అన్నీ ధనిక వర్గం చేతుల్లో ఆ వర్గ ప్రయోజనాలను ప్రచారం చేసే సాధనాలుగా ఉండడం నేడు మనం చాలా స్పష్టంగా గమనిస్తున్నాం.

గుత్త పెట్టుబడి పరిస్థితులలో ప్రజలు కాక ద్రవ్య పెట్టుబడి ఉన్న పెద్దలు ప్రభుత్వాలను నియమిస్తారు. గుత్త సంస్థల అధినేతలు కానీ, లేదా వారి తాబేదారులు కానీ, ప్రభుత్వాలలోనూ, మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలలోనూ ప్రధాన స్థానాలను ఆక్రమిస్తారు.

అనేక తరాల కార్మికులు పోరాటాల ద్వారా సంపాదించుకున్న హక్కులన్నింటినీ కాలరాయడానికి ప్రయత్నిస్తారు. ఈ పరిస్థితి కారణంగా గుత్త పెట్టుబడిదారీ విధానానికీ, అభివృద్ధి నిరోధకతకూ వ్యతిరేకంగా ప్రజా పోరాటాన్ని మరింత తీవ్రం చెయ్యాల్సిన అవసరం తలెత్తుతుంది.

ఈ గుత్త పెట్టుబడిదారీ విధానం గురించి మేము ప్రచురించబోయే రెండో భాగంలో వివరంగా ఉంటుంది.


రాబోయే కాలం - పెట్టుబడి నియంతృత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాల యుగం అని నేను నమ్ముతున్నాను. ఈ యుగంలో కార్మిక వర్గం పెట్టుబడిదారీ వ్యవస్థను కూలద్రోసి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించే తన చారిత్రక కర్తవ్యాన్ని గుర్తుకు తెచ్చుకుని, తన మనుగడ కోసం పెట్టుబడిదారీ వ్యవస్థతో రాజీలేని వర్గ పోరాటం చెయ్యవలసి ఉంటుంది.

అలా పోరాటం చెయ్యాలంటే, చరిత్రలో తన స్థానం ఏమిటో, తన కర్తవ్యం ఏమిటో కార్మిక వర్గానికి తెలియజెప్పే ఇటువంటి పుస్తకాల అవసరం ఎంతో ఉంది అని కూడా నేను అభిప్రాయపడుతున్నాను.


ఈ పుస్తకం ప్రచురణతో మా బాధ్యత ముగిసింది. కానీ, ఈ పుస్తకాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్ళాలంటే మీ లాంటి మిత్రుల సహకారం మాకు కావాలి.

మా పుస్తకాన్ని ప్రజలలోకి, ముఖ్యంగా కార్మిక వర్గంలోకి, తీసుకు వెళ్ళడానికి తమ వంతుగా మిత్రులందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను.

- తోలేటి జగన్మోహనరావు



## డార్విన్ తన అవసాన దశలో పశ్చాత్తాపం ప్రకటించాడా???? - రావిపూడి వెంకటాద్రి.



జీవపరిణామ సిద్ధాంతాన్ని గురించిన ఆలోచనలు యేదో ఒక రూపంలో రెండువేల సంవత్సరాలకు పూర్వం నుంచి వున్నాయి. ఆధునిక యుగంలో ప్రధమంగా ఫ్రెంచి జీవశాస్త్రజ్ఞుడు లామార్క్ (1744-1829) దానిమీద విశేషంగా కృషిచేసి గ్రంథాలు రాసినప్పటికీ, చార్లెస్ రాబర్ట్ డార్విన్ (1809-82) పరిశోధనలతో దానికి ప్రసిద్ధి యేర్పడింది.

1859లో "జాతుల ఆవిర్భావం" గురించి ఆయన పుస్తకం ప్రచురించాడు. క్రైస్తవమతం తుపానురేపింది. జీవజాతులన్నీ క్రమానుగతంగా పరిణామం చెందాయనేది డార్విన్ పుస్తకం స్పష్టం చేసింది. 1863లో థామస్ హక్స్లీ ఆ సూత్రాన్ని మనిషికి కూడా అన్వయించాడు. తర్వాత 1871లో డార్విన్ "నరావతరణ" అనే పుస్తకం వెలువరించారు. క్రైస్తవులిక వుండబట్టలేక పోయారు. జీవపరిణామ సిద్ధాంతాన్ని హేళనగా “డార్వినిజం” అని పిలవడం ప్రారంభించారు. చివరకది డార్వినిజంగానే ప్రఖ్యాతమైంది.

జీవజాతులన్నీ క్రమపరిణామంలో యేర్పడ్డాయని అంగీకరిస్తే బైబిలు సృష్టిసిద్ధాంతం తప్పయిపోతుంది. దేవుడు తన రూపంలో మనిషిని సృష్టించాడనే బైబిలువాదం అబద్ధమై పోతుంది. అది అబద్ధమైతే బైబిలు అంతా అబద్ధమై పోతుంది. అందువల్ల జీవపరిణామ సిద్ధాంతం క్రైస్తవ మతస్థులకు కంటకప్రాయమై పోయింది.

క్రైస్తవేతర దేశాల్లో విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెందకపోవడం వల్ల క్రైస్తవేతరులు దాని వూసుయెత్తుకోలేదు. అభివృద్ధిచెందిన పాశ్చాత్య దేశాల్లోనే డార్వినిజం కూడా బాగా ప్రచారంకావడం వల్ల, అక్కడ ప్రధానంగావున్న క్రైస్తవ మతానికి అది తలనొప్పిగా తయారైంది.

అందువల్లనే అమెరికా వంటి దేశాల్లో యిప్పటికీ క్రైస్తవులు కొందరు డార్విన్ జీవ పరిణామవాదాన్ని యెదుర్కొంటున్నారు. అది తప్పని రుజువు చేయడానికి శాస్త్రపద్ధతులనే అనుసరిస్తున్నారు. అది ఒక పర్వం.

ఆ మధ్యకాలంలో కొన్నాళ్లు మతస్థులు డార్వినిజాన్ని కాదనలేని పరిస్థితిలో యిరుక్కుపోయారు. అందువల్ల "డార్విన్ కూడా మతస్థుడే, ఆస్తికుడే" అనే వాదం లేవదీశారు.

ప్రఖ్యాత శాస్త్రజ్ఞుల్ని మతస్థులుగా చిత్రించడం, ప్రసిద్ధనాస్తికులు తమ అవసానకాలంలో పశ్చాత్తాపం (Confession) వెల్లడించారని ప్రచారం చేయడం మతస్థులకొక ఆచారంగా మారింది.

"నిజానికి డార్విన్ పరిణామవాదం యేమి చెపుతున్నది? అది సరయినదవునా, కాదా" అనేది ప్రధానం కాని, "డార్విన్ మతనమ్మకాలేమిటి? ఆయన ఆస్తికుడా, నాస్తికుడా?" అనేది అంత ప్రధానం కాదు. గొప్పవాళ్లు చెప్పిన ప్రతి విషయాన్నీ మనం ఆమోదించలేము. ఒక శాస్త్రజ్ఞుడు యే శాస్త్రాంశంలో గొప్పవాడయితే, ఆ శాస్త్రాంశంలో ఆయన అభిప్రాయాన్ని మన్నిస్తాం.

అయితే, డార్విన్ విషయానికి వస్తే, ఆయన నాస్తికుడనే తేలుతుంది. డార్విన్ జీవించివుండగా పెద్దస్థాయిలో ఆయన మీద దాడి జరిగింది. ఆయన సభల్ని చెడగొట్టారు. తలెత్తుక తిరగడానికి వీలులేనంతగా అవహేళనలను ఆయన సహించవలసి వచ్చింది. ఆయన తన తాత్విక విశ్వాసాలను స్వీయ చరిత్రలో రికార్డు చేశారు. ఆయన జీవితకాలంలో అది అచ్చుకాలేదు. ఆయన మరణానంతరం ఆయన బంధువులు దాన్ని ప్రచురించారు.

కానీ, మత సమాజానికి భయపడడం వల్లనూ, వారు మతస్థులు కావడం వల్లనూ, వారు డార్విన్ స్వీయ చరిత్రలో కొన్ని భాగాలను ప్రచురించకుండా ఆపివేశారు. తర్వాత డార్విన్ మనుమరాలు నోరాబార్లో ఆస్వీయ చరిత్ర నుంచి సెన్సార్ చేసిన భాగాలను కూడా కలిపి ప్రచురించింది.

అందులో డార్విన్ మతంమీద వెల్లడించిన అభిప్రాయాలు చాలా స్పష్టంగా వున్నాయి. తన విశ్వాసాలూ, సంశయాలూ, అవిశ్వాసాలూ ఆయన దాచుకోలేదు. డార్విన్ వాక్యాలను యధాతధంగా చూస్తే, ఆయన క్రైస్తవం నుంచి అవిశ్వాసానికీ, అజ్ఞేయవాదానికీ, నాస్తికతకూ క్రమంగా నడిచినట్లు స్పష్టమవుతుంది. "బేబెల్ గోపురం కట్టుకథను బట్టీ, 'ఇంద్ర' ధనుస్సు సూచన అనడాన్ని బట్టీ, కసితీర్చుకొనే క్రూరుడి స్వభావాన్ని దేవుడికి అంటగట్టడాన్ని బట్టీ, ప్రపంచాన్ని గురించి బైబిలు పాత నింబంధన యిచ్చిన తప్పుడు చరిత్రను నమ్మడానికి వీలులేదని క్రమంగా నేను గ్రహించాను.

అలా నిదానంగా అవిశ్వాసమనేది నాలోకి ప్రాకింది. చివరకు పూర్తిగా అవిశ్వాసినైనాను. నా నిర్ణయం తప్పని మరెన్నడూ క్షణకాలమైనా నాలో సంశయం కలుగలేదు. క్రైస్తవం సత్యమైనదని ఎవరైనా ఎలా అనుకోగలరో నాకు అర్థం కాలేదు. అది పరమ నికృష్టసిద్ధాంతం అన్నాడు.. ఆయన సొంత మాటల్లో చూడండి

"I had gradually come to see that the Old Testament from its manifestly false story of the world, with the tower of Babel, the rainbow as a sign, and from its attributing to God the feelings of a revengeful tyrant was no more to be trusted..." Thus disbelief crept over me at a very slow rate, but was at last complete... and have never since doubted even for a single second that my conclusion was correct. I can indeed hardly see how any one ought to wish Christianity to be true..... "And this is a damable doctrine..............

డార్విన్ యెంతగా క్రైస్తవమత వ్యతిరేకో, యింత కంటె రుజువేమి కావాలి? అయితే డార్విన్ తాను ఆస్తికుణ్ణికానన్నాడు. అజ్ఞేయవాదిగా తృప్తి చెందుతానన్నాడు.

తాను నాస్తికుణ్ణి కానని అనలేదు. అజ్ఞేయవాది అంటే నాకు "తెలియదు" అనేవాడు. "దేవుడున్నాడా, లేదా?" అని అడిగితే "నాకు తెలియదు" అంటాడు. దేవుడున్నాడని చెప్పలేని వాళ్ళంతా నాస్తికులే. అజ్ఞేయవాద సారాంశం నాస్తికత్వమే. వాళ్ళొక దశలో తమను తాము "అజ్ఞేయవాదులం" అని పిలుచుకున్నారు. దేవుడున్నాడన్న విశ్వాసం కలవాళ్ళు ఆస్తికులు లేని వాళ్ళందరూ ఆస్తికులు కారు. ఆస్తికులు కాని వారినందరినీ మతాలు పాషండులు (heretics) గా నాస్తికులుగా పరిగణిస్తాయి. అందుచేత యెలా చూచినా డార్విన్ నాస్తికుడి క్రిందే లెక్క ఈ క్రింది వాక్యాలు పరిశీలించండి:

- "మనోహర దృశ్యాలు చూచినప్పుడు నా మానసికాను భూతిలో కలిగిన అద్భుతభావన యిప్పటికీ కలుగుతూనే వుంది. అదెలా కలుగుతున్నది అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమైనప్పటికీ, దేవుడున్నాడనే వాదానికి దాన్ని ఆసరా చేసుకోడానికి వీలులేదు. అలాంటి భావన సంగీతం విన్నప్పుడు కూడా కల్గుతుంది. జీవులన్ని రకాలుగా వుండడానికి కానీ, ప్రకృతి వరణానికి కానీ, వెనుక ప్రచ్ఛన్నహస్తం (ఉద్దేశం) ఉన్నదనుకోవడానికి వీలులేదు. గాలి వీచినట్లే అదీ జరుగుతుంది. ప్రకృతిలో ప్రతిదీ స్థిరమైన నియమాలకు ఫలితం. ఈ విశ్వాన్ని సృష్టించగలంత శక్తివంతుడు, విజ్ఞాని ఉంటే కోట్లాది అధమజాతి జీవులు బాధపడటంలో అర్థంలేదు అంటాడు.

The state of mind which grand scenes formerly excited in me, didnot essentially differ from that which is often called the sense of sub limity and however difficult it may be to explain the genesis of this sense. it can hardly be advanced as an arguemet for the existence of God any more than the powerful though vague, and similar feelings excited by music. There seems to be no more design in the variability of organic beings and the action of natural selection, than in the course which the wind blows. Every thing in nature is the result of fixed laws..... A being so powerful and so full of knowledge as a God who could create the universe...... it revolts our understanding to suppose that his benevolence is not unbounded, for what advantage can there be in the sufferings of millions of the lower animals.....?

ఇలా డార్విన్ దేవుడిమీద తన నమ్మకంలేమిని అతి స్పష్టంగా వివరించాడు. ఇలా తమ నిర్ణయాలను చెప్పగలిగిన శాస్త్రజ్ఞులు కొందరే వుంటారు. అందువల్ల అలా చెప్పలేని శాస్త్రజ్ఞులంతా ఆస్తికులనుకోడానికి వీలులేదు. శాస్త్రజ్ఞుల్లో హేతువాదులూ, నాస్తికులూ, భౌతికవాదులూ ఎక్కువ సంఖ్యలో వుంటారనేది నిస్సంశయం. అనేక కారణాల వల్ల చాలా మంది తమ అభిప్రాయాలను బహిరంగంగా వెల్లడించలేదు.

-రావిపూడి వెంకటాద్రి గారు రాసిన ,,"జీవమంటే ఏమిటి" పుస్తకం నుండి.

సేకరణ: పి జె సునీల్. (sunil pilli)

7. 10. 2021

## ఇక రాబోయే ఎన్నికలలో విజ్ఞతతో తేల్చుకోవలసింది ప్రజలే

**************




ప్రజాస్వామ్య సౌధానికి నాలుగు మూల స్థంబాలుగా శాసనసభ (పార్లమెంటు), కార్యనిర్వాహక శాఖ (ప్రధానమంత్రి, మంత్రిమండలి), న్యాయశాఖ (సుప్రీంకోర్టు/హైకోర్టు), పత్రికలు (ఎలట్రానిక్ మీడియా ఫోర్త్ ఎస్టేట్గ్) గా పేర్కొంటారు. వీటితోపాటు ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి ఎన్నికల కమీషన్, దర్యాప్తు సంస్థలు సిబిఐ,ఈడీ,ఐ.టీ, ఏసిబి,మొదలైన వ్యవస్థలను ప్రధానంగా ప్రస్తావిస్తారు.

అయితే ఈ వ్యవస్థలను కేవలం వాటి భౌతిక నిర్మాణ రూపంలోనే కాకుండా, వాటికి ఉన్న చట్టపరంగా లభించిన అధికారాలు, విధులు ఆచరణలో వాటి పనితీరు, సమర్ధత ఆధారంగా మన దేశంలో ప్రజాస్వామ్యం ఏ తీరుగ అమలవుతుందో అంచనా వేయవచ్చు.

మొదట పార్లమెంటు:

----------------------------

దీనిలో లోకసభలో 543, రాజ్యసభలో 245 మంది సభ్యులు వుంటారు. వీరిలో 233 మంది యం.పిలు (సుమారుగా 44శాతం ) తమ పై క్రిమినల్ కేసులు వున్నాయని 2009లో ప్రకటించారు.వీరిలో అధికశాతం కోటీశ్వరులే .అంటే వీరు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తారో అంచనా వేయవచ్చు.

ఎక్కువ శాతం మంది యం.పిలు అసలు ప్రజా సమస్యల పై ప్రశ్నలు వేయరు. ప్రశ్నలు వేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. పార్లమెంటు పని దినాలు కూడా తక్కువే.

ఈ మధ్య ఏలాంటి చర్చలు లేకుండానే 140 కోట్ల ప్రజల కు సంబంధించిన అతి ముఖ్యమైన బిల్లులు పాసై పోతున్నాయి. బిజెపి కి ఉభయసభల్లో తిరుగులేని బుల్డోజర్ మెజారిటీని ప్రజలు ఇవ్వటం వల్ల ఇది సాధ్యం అయింది.

కార్యనిర్వాహకశాఖ:

----------------------------

దీనిలో భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, మంత్రి మండలి ఉంటారు. రాష్ట్రపతి నామమాత్రపు అధికారి. మంత్రి మండలికి నాయకత్వం వహించేది ప్రధానమంత్రి.

ఏ ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవాలన్నా మంత్రి మండలిలో చర్చించి మెజారిటీ అభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాలి. కానీ మోది ప్రధాన మంత్రిగా మంత్రి మండలితో చర్చించించకుండానే

ఏక పక్షంగా, దేశాన్ని, ఆర్థిక వ్యవస్థను కుదిపేసే "డీమానిటైజేషన్" లాంటి అతి ముఖ్యమైన, సంచలన ప్రకటన చేశారు. తరువాత మంత్రి మండలికి నివేదించారు. అప్పటి నుండి  ప్రధాన మంత్రి హోదాలో ఏక పక్ష నిర్ణయాలతో "వన్ మ్యాన్ షో' నడుస్తుంది.

నాటి నుండి దేశ ఆర్థిక పరిస్థితుల పై ఆర్థిక నిపుణుల సలహాలు పాటించకుండా, వేగంగా నిర్ణయాలు తీసుకోవటం వల్లా మన ఆర్థిక వ్యవస్థ, విదేశీ రుణభారం వలలో చిక్కుకుంది. దాని బరువును తగ్గించు కోవటానికి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారు.

దానితో క్రమంగా నిరుద్యోగం ప్రబలుతుంది. రూపాయి విలువ గతంలో ఎన్నడూ లేనంత ధారణంగా (82.68%) పడిపోయింది. ప్రపంచ పేదరిక సూచిలో మన దేశ స్థానం (55.1 %) కి పడిపోయింది.ఇలాంటి అసమర్థ నాయకత్వాన్ని రెండవసారి కూడీ ఎన్నుకున్న పాపం ప్రజలదే.

న్యాయ వ్యవస్థ (హై కోర్ట్ /సుప్రీం కోర్టు):

-----------------------------------------------------

ఈ రోజు న్యాయ వ్యవస్థలో తగినంత మంది న్యాయమూర్తుల సంఖ్య, ఇతర సిబ్బంది తగినంతగా లేరు. న్యాయమూర్తుల నియామక విషయంలో కొలీజియం, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ మధ్య వివాదం నడుస్తుంది.

కొలీజియమం వ్యవస్థ బాగానే పనిచేస్తుందని న్యాయమూర్తులు భావిస్తుంటే, లేదు న్యాయ మూర్తుల నియామకంలో, పారదర్శకత లేపించిందని ప్రభుత్వ జోక్యం వుండాలిసిందే నని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పట్టుపడుతుంది.

ఈ వివాదం వల్ల, జాప్యం జరిగి, నాయమూర్తుల కొరత ఏర్పడి లక్షల సంఖ్యలో కేసులు పెండింగులో పడిపోతున్నాయి. ప్రజలకు సత్వర న్యాయం జరగటం లేదు.

అంటే సకాలంలో లభించని న్యాయం కాలయాపన జరిగితే అన్యాయం జరిగినట్లే.

పత్రికలు ( ప్రింట్ /ఎలక్ట్రానిక్/సోషల్)మీడియా:

-----------------------------------------------------------

మన దేశంలో పేరు పొందిన పత్రికలు, టి.వి. , ఇతర ప్రచార, ప్రసార సాధనాలు అన్నీ రాజకీయ వత్తిడి వల్ల, ఆదాయం కోల్పోయి తమ స్వతంత్రతను,స్వేచ్ఛను కోల్పోయాయి. పార్టీకి కొన్ని అమ్ముడు పోయాయి. లేదా ఈడి, ఐటి, సిబిఐ, దాడులకు భయపడు తున్నాయి.

ఈ రోజున మీడియా సంస్థలు సరైన సమాచారం (వాస్తవ వార్తలు) ఇవ్వక పోగా తప్పుడు సమాచారం, పేయిడ్ న్యూస్ అందిస్తూ ప్రజలను గందరగోళంలో పడేస్తున్నాయి. రాజకీయ పార్టీలకు కరపత్రాలుగా, తమ స్వీయ వ్యాపార ప్రయోజనాలే ముఖ్యంగా పనిచేస్తున్నాయి.

సోషల్ మీడియాలో వార్తలు ఏది నిజమో నమ్మలేము. బూతుల పంచాంగానికి నిలయంగా మారింది.

వ్యక్తిగత దూషణలకు, కక్ష్య సాధింపులకు, బ్లాక్ మేయిల్ రాజకీయాలకు నిలయంగా, పిచ్చోడి చేతిలో రాయిగా మారింది.

ఎన్నికల కమీషన్:

-----------------------

ఇది తన రాజ్యాంగం విధులను సక్రమంగా పాటించటం లేదు. శేషన్ హయాంలో మాదిరిగా నిర్భయంగా, నిష్పాక్షికంగా ఎన్నికలను నిర్వహించటం లేదని అనేక వర్గాల నుండి ఆరోపణలు వస్తున్నాయి.

ఎన్నికలలో అవినీతిని, అక్రమాలను నిరోధించటం లేదు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటుందని అభిప్రాయం ప్రజల్లో బలంగా వుంది.

లక్షల, కోట్ల అక్రమ సంపాదనతో ఓటర్లను / ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేస్తున్నా, ఓటర్లను లంచాలతో ముంచెత్తుతున్నా, మద్యం ఏరులైపారుతున్నా ఎన్నికల సంఘం పట్టించుకోవట్లేదు.

ఇక ప్రతిపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం ఐటీ/ఈడీ/సిబిఐ సంస్థలతో దాడి చేయించి లొంగ దీసుకుంటున్నాయి. నోరెత్తైన ప్రజాస్వామిక వాదులను, పౌరహక్కుల నేతలపై అక్రమ కేసులు బనాయించి వారి నోరు నొక్కుతున్నారు.

కవులు, కళాకారుల పర్సనల్ కంప్యూటర్లలోకి ఇజ్రాయెల్ సాఫ్ట్వేర్ మాల్ వేరుతో అక్రమగా జొరబడి దేశ ద్రోహ చట్టాలు వర్తించేలా తప్పుడు సమాచారం చొప్పించి, వారికి కోర్టుల్లో బేయిల్ రాకుండా చేస్తున్నారు.

ప్రతిపక్షాల ఇండ్ల పై, వారి ఆఫీసుల పై దాడులు చేయించి, అరెస్టులు చేయింస్తున్నారు.

తమ అక్రమ మీడియా సంస్థలతో (సోషల్ మీడియా సంస్థలతో) అసత్యపు విష ప్రచారాలు, ప్రాపగాండతో సాధారణ ప్రజలను నమ్మించటమే లక్ష్యంగా బిజెపి, ఆర్.యస్.యస్. మూకలు పనిచేస్తున్నాయి.

ఈ సంస్థలు తమ పేయిడ్ న్యూస్ ను సోషల్ మీడియా తో ఫేక్ వార్తలు, ఆడియోలు, వీడియో సృష్టించి, మార్ఫింగులు చేసి, నిజాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

మొన్న పార్లమెంటులో మహువా మొయిత్రా లేవనెత్తిన ప్రతి అంశం, వేసిన ప్రతి ప్రశ్న అక్షరం సత్యం. మన దేశంలో ఒక మహిళా పార్లమెంటేరియన్ కు వున్న తెగువ, దమ్ము, ధైర్యం, సాహసం ఈ పేరొందిన పత్రికలకు టివి ఛానళ్ళకు, ఇతర ప్రతిపక్షాలకు లేదు.

ఆమె ప్రశ్నలలో ప్రభుత్వ అధికారిక గణాంకాల సహితంగా కుండ బ్రద్దలు కొట్టినట్లు మాటలు, తూటాలను సంధిస్తుంటే ధీటైన సమాధానం చెప్పే ఛేవలేని మన దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నెవ్వరపోయింది.

తెల్లమొఖం వేసింది. బిత్తర చూపులు చూసింది. సచ్చు, పుచ్చు సొల్లు కబుర్లు చెప్పింది.

బిజెపి పరువు గంగలో కలిసింది. మన దేశ ఆర్థిక పరిస్థితి, రూపాయి పతనం గత 75 సంవత్సరాలలో ఎన్నడూ ఇంతగా దిగజారలేదు.

కుల, మత ప్రస్తావనను తెచ్చి, దేశంలో హింసాకాండను రేపి దేశ సమైక్యతను నాశనం చేస్తుంది.

రాజ్యాంగంలో పేర్కొన్న సమాఖ్య స్ఫూర్తిని తుంగలోకి త్రొక్కి, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను నాశనం చేస్తుంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రతిపక్ష ప్రభుత్వాలను అక్రమ మార్గంలో పడగొడుతుంది.

స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేయాల్సిన ఐటీ, ఈడీ సంస్థలను, వ్యవస్థల స్థాయిని దిగజార్చుతుంది.

వాటిని జేబు సంస్థలుగా మార్చి, వాటని ప్రయోగించి, యం.యల్.ఏ. లను, యంపి.లను బెదిరించి బిజెపిలో కలుపుకోవటం.

అక్రమ మార్గంలో ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చి అధికారం చేపట్టడాన్ని ఎనిమిది రాష్ట్రాల్లో చూశాము. గవర్నరు వ్యవస్థ స్థాయిని దిగజార్చింది.

ఇతర రాజ్యాంగం సంస్థలను భ్రష్టుపట్టించింది. దేశంలో ఇతర రాష్ట్రాలకు కూడా చెంద వలసిన కోట్లాది ప్రజా ధనాన్ని ఒక్క గుజరాత్ లోనే అక్రమంగా వెదజల్లింది, మొత్తం కేంద్ర మంత్రులను దింపి, విస్తృతంగా ప్రచారం చేయించి గుజరాత్ లో ఏడవ సారి కూడా ఘన విజయాన్ని సాధించింది.

ఒక దేశ ప్రధాని, ఒక రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో గుజరాత్ ముఖ్య మంత్రిగా తన స్థాయిని తగ్గించుకుని అనేకసార్లు ఎన్నికల కోసం గుజరాత్ లో ప్రదక్షిణలు చేయటం సిగ్గుచేటు.

గతంలో ఎననడూ ఎప్పుడూ ఎక్కడా, ఎవరూ ఈ స్థాయికి దిగజారలేదు. ఎన్నికల కమీషన్ పై ఒత్తిడి తెచ్చి తనకు అనుకూలంగా ఎన్నికల తేదీలు తన పార్టీ పథకాలు ప్రకటించిన తరువాత నిర్ణయించేలా చేసింది.

అయినా ప్రజల ఈ విషయాలను గమనిస్తూనే వున్నారు. డిల్లీ లో జరిగిన మునిసిపల్ ఎన్నికలలో, హిమాచల్ ప్రదేశ్ లో తమ నిర్ణయాన్ని ఘాటుగానే చెప్పారు.

రాబోయే ఎన్నికలలో ప్రతిపక్షాలు బుద్ధి తెచ్చుకుని ఏకమై ఉమ్మడి ప్రణాళిక, ఏకీకృత ఆర్థిక లక్ష్యాలతో, ఆచరణ సాధ్యమయ్యే కార్యాచరణతో పోటీచేస్తే గానీ ఈ అప్రజాస్వామిక, మతోన్మాధ బిజెపి పార్టీని నిలువరించ లేము.

లేకపోతే ప్రజలు విలువైన రాజ్యాంగ హక్కులు కోల్పోతారు.

ఇప్పటికే బిజెపి ప్రభుత్వం తన అసమర్థ పాలనతో కోలుకోలేనంతగా అప్పుల భారాన్ని ప్రజలు పై మోపింది.

ఇక రాబోయే ఎన్నికలలో లోనైనా విజ్ఞతతో తేల్చుకోవలసింది ప్రజలే వారికి కావాల్సింది శాంతియుత, లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యమా?, లేక హింసాత్మక హిందూ మతోన్మాధ, అప్రజాస్వామిక రాజ్యమా?

*డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్,

వరంగల్/హైదరాబాద్.

9849328496.

(ఈ వ్యాసం లో అభిప్రాయం రచయిత వి మాత్రమే. Cpiml Redstar కి సంబంధించినవి కాదు)

## ప్రెస్ నోట్: నార్కట్ పల్లి, 24-13-2022

## కామ్రేడ్ ఆమనగంటి నర్సిరెడ్డి ఆశయ సాధనలో ఉద్యమిద్దాం - ఆమనగంటి నర్సిరెడ్డి సంతాప సభలో సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) రెడ్ స్టార్ పిలుపు.



విప్లవ ప్రతిఘటనోద్యమ నేత, ఉమ్మడి విప్లవకారులలో మొదటితరం నాయకులు, సిపిఐ(ఎం.ఎల్) రెడ్ స్టార్ నల్గొండ జిల్లా కమిటి సభ్యులు కామ్రేడ్ ఆమనగంటి నర్సిరెడ్డి ఆశయ సాధనకు ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటి కార్యదర్శి షేక్ షావలి, సిపిఐ(ఎం.ఎల్) రెడ్ స్టార్ నల్గొండ జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జక్కుల నర్సింహ్మ సంతాప సభకు హాజరైన విప్లవ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

డిసెంబర్-24, 2022, శనివారంరోజు నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, గుమ్మల్ల బావా గ్రామంలో డిసెంబర్-15 న గుండెపోటుకు గురై మరణించిన కురువృద్ధుడు ఆమనగంటి నర్సిరెడ్డి సంతాప సభను రెడ్ స్టార్ అనుబంధ రైతు సంఘం నాయకులు దోనాల లింగారెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈ పై కార్యక్రమంలో ఆమనగంటి నర్సిరెడ్డి పెదబాబు శ్రీనివాస్ రెడ్డి, షేక్ షావలి, జక్కుల నర్సింహ్మ పాల్గొని ప్రసంగించారు.

దున్నేవానికే భూమి దక్కాలని వందల వేల ఎకరాల భూ పోరాటాలలో ప్రజలను కదిలించి పోరాడిన విప్లవ యోదుడు నర్సిరెడ్డి అని కొనియాడారు.

విప్లవోద్యమంలో తలెత్తిన చీలికల సందర్భంలో తీవ్ర మనస్థాపానికి గురి అయ్యేవారని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి మరణం విప్లవ ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు.

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, నర్సిరెడ్డి మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

డిసెంబర్-6 నుండి 25 వరకు దేశవ్యాప్తంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనుసరిస్తున్న విద్వేషపూరితమైన రెచ్చగొట్టే చర్యలు మరియు భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు జరుపుతున్న బిజేపి మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా సభలు, సమావేశాలు జరిపి, రాజకీయ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టండని సిపిఐ(ఎం.ఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటి ఇచ్చిన పిలుపులో బాగంగ కామ్రేడ్ నర్సిరెడ్డి సంతాప సభను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.

సభ ప్రారంభానికి ముందు రెండు నిముషాలు మౌనం పాటించి కామ్రేడ్ ఆమనగంటి నర్సిరెడ్డికి ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు.

ఒంగోలులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనస్మృతిని దహనం చేస్తున్న కార్యక్రమం.





ఒంగోలు లో మాట్లాడుతున్న సిపిఐ (యం.యల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు.






పత్రిక ప్రకటన:

తేదీ: 25 డిసెంబర్2022

అర్ ఎస్ ఎస్ ఫాసిజానికి వ్యతరేకంగా సదస్సు



కుంరం భీం జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఫాసిజానికి వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి అధ్యక్షతన జాతీయ ప్రచారంలో భాగంగా కేంద్ర కమిటీ పిలుపుమేరకు సదస్సు నిర్వహించడం జరిగింది.

అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ యూరప్ లో ఫాసిజం 1920 సంవత్సరంలో వచ్చింది అదే కాలంలో దేశం మన దేశంలో ఆర్ఎస్ఎస్ ఏర్పడింది.

నల్ల చొక్కాలు వంటి అర్ధ సైనిక అరాచక గుండాలకు శిక్షణ ఇచ్చిన ఎడ్యుకేషన్ ఫాసిస్ట్ అకాడమీ 1937లో నాసిక్లో బోన్ సదా సైనిక పాఠశాలను ప్రారంభించారు.

ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు అర్ధ సైనిక అర్ధశిక్షణ ఇవ్వడానికి ఇది ప్రారంభించబడింది.

రాజకీయ సాధనంగా బి జే పీ కి జన్మ నిచ్చిన ఆర్ఎస్ఎస్ ఆగస్ట్1947 నుండి అర్ధ శతాబ్దానికి పైగా నాగపూర్ ప్రధాన కార్యాలయంలో ఎగురవేయడం మానేసింది.

భారత రాజ్యాంగాన్ని తిరస్కరించడంతోపాటు ఆ సమయంలో ఆర్ఎస్ఎస్ మనుస్మృతి ని కూడా ప్రతిపాదించింది, డాక్టర్ బి అర్ అంబేద్కర్ గారు రూపొందించ బడిన రాజ్యాంగంను 11 1949న నిషేధించాలని ఆర్ఎస్ఎస్ ప్రయత్నించింది.

ఈ విధంగా డిసెంబర్ 25న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఫాసిజం యొక్క సైద్ధాంతిక పునాది అయిన మనస్మృతి ని దహనం చేసిన రోజు మనువాద హిందుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న రాజకీయ ప్రచారాన్ని అన్ని అభ్యుదయ ప్రజాస్వామ్య వర్గాలతో కలిసి లౌకిక దేశభక్తి కలిగిన ప్రజలు కార్మిక వర్గం రైతులు మరియు అణగారిన వారందరినీ విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ సదస్సులో ఏ బి ఎం జిల్లా అధ్యక్షులు రాజేష్, నాయకులూ తిరుపతి, బహదూర్ షా, ప్రియాంక, అనీల్, డి బి పి జిల్లా అధ్యక్షులు దయాకర్, అనిల్ పాల్గోన్నారు.

విప్లవభి వందనములతో,

గొగర్ల తిరుపతి

జిల్లా కార్యదర్శి సిపిఐ ఎం ఎల్ రెడ్ స్టార్ పార్టీ

మొబైల్ నంబర్:9121034730

25 డిసెంబర్ 2022

పత్రికా ప్రకటన: 26-12-2022 మార్టూరు

## మనువాద హిందుత్వ సైద్ధాంతిక ప్రాతిపదికను బట్టబయలు చేసి ఓడించండి!



RSS ఫాసిజానికి వ్యతిరేకంగా డిసెంబర్ 6 నుండి 26/2022 వరకు జరుగుతున్న జాతీయ రాజకీయ ప్రచారాన్ని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా ఈరోజు మార్టూరు సెంటర్లో మనుస్మృతి ప్రతులను దగ్ధం చేశారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి మేకా ఇర్మియా అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మహ్మద్ బాషా మాట్లాడుతూ... 67 ఏళ్ళలో పాలకులు చేసిన అప్పులు 55 లక్షల కోట్లు ఐతే నరేంద్రమోడీ (బిజెపి) కేవలం 8ఏళ్ళ పాలనలో చేసిన అప్పులు 80 లక్షల కోట్లు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం గురించి, వ్యాపారస్తులు, కార్పొరేట్లు ఎగవేస్తున్న ఆదాయపు పన్నుగురించి, కార్పొరేట్లకు ఇస్తున్న లక్షల కోట్ల రుణమాఫీ గురించి, గిట్టుబాటు ధరలు లేక ప్రతిరోజు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న వాటిపై ఏటువంటి చర్యలు తీసుకోకుండా, పూర్తి మెజారిటీ ఉండి కూడా గత ప్రభుత్వాల మీద నిందలు వేస్తూ కాలయాపన చేస్తుంది. దేవుడు, మతము, కులం, హలాల్, హిజాబ్, మసీదు, ఆవు అంటూ మనువాద హిందుత్వ సైద్ధాంతిక ప్రాతిపదికతో ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్నారు. వీరి సైద్ధాంతిక ప్రాతిపదికను బట్టబయలు చేసి ఓడించాలని ఆయన అన్నారు. తర్వాత బహుజన మహా కూటమి రాష్ట్ర నాయకులు మైలా చిన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ...1927 డిసెంబర్ 25 తేదీన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మనుస్మృతిని తగులబెట్టి సంఘపరివార్ శక్తులకు సవాల్ విసిరారన్నారు. దళితులు మైనార్టీలు ఆదివాసులు పేదలపై బ్రాహ్మణీయ RSS/BJP శక్తుల దాడిని ప్రతిఘటించి ఓడించాలని పిలుపు నిచ్చారు.



ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఆర్ డబ్ల్యూఓ రాష్ట్ర కార్యదర్శి సుజాత, తస్లిమా కులనిర్మూలన ఉద్యమం నాయకులు పల్లెపాగు ఇశ్రాయేలు, వి.చలపతి, సుబాని, ఖాదర్ వలి, జండ్రాజుపల్లి.అంజయ్య, నరేష్, గద్దె రామారావు తదితరులు పాల్గొన్నారు.

అభినందనలతో

షేక్ మహ్మద్ బాషా

సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు

పత్రిక ప్రకటన: తేది:29-12-2022.

ఈ రోజున CPI(ML) రెడ్ స్టార్ పార్టి ఆధ్వర్యంలో మంచిర్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ మాట్లాడుతూ మంచిర్యాల టూ టౌన్ గా పేరు పొందిన హమాలివాడ, గాంధీనగర్, గోపాల్ వాడ, తిలక్ నగర్, అశోక్ రోడ్, దొర గారి పల్లె, రాజీవ్ నగర్, అమరాజి, వేములపల్లి వివిధ వాడల నుండి రోజు పనుల కోసం కాలినడక ద్వారా రైల్వే గేట్ నుండి వేలాదిమంది వెళ్లి వచ్చేవారు వీరిలో ముకారాం చౌరస్తా అడ్డా కూలీలు మరియు వర్తక వాణిజ్య రంగాలలో పనిచేసే మహిళలు యువతులు అత్యధికంగా ఉన్నారు వీరి భద్రతకై రైల్వే గేట్ ద్వారా కాలినడకన వెళ్లడానికి దారి ఇవ్వవలసిందిగా కోరుతున్నాం.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లో లైట్స్ సౌకర్యం లేకపోవడం ఆటోలు బైక్స్ కారులతో రద్దీగా ఉండి నడక నడిచే వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మహిళలు, యువతులు, వృద్ధులు, వికలాంగులు అనేకమంది ఈ రెండు రోజుల నుండి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

వేలాదిమంది ఎదుర్కొంటున్న సమస్య మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

కావున ప్రజల బాధలు అర్థం చేసుకొని కాలినడకన వెళ్లడానికి దారి ఇవ్వగలరని మంచిర్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ గారిని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో (TUCI) మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల సదానందం, (AIRWO) మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు తాటికొండ రమాదేవి మరియు భవన నిర్మాణ అడ్డా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు M రాములు, అధ్యక్షుడు చదువుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

విప్లవ అభినందనలతో,

జాడి దేవరాజ్


మంచిర్యాల జిల్లా కార్యదర్శి

CPI(ML) రెడ్ స్టార్ పార్టీ

సెల్ నెంబర్: 9553342686

పత్రిక ప్రకటన:  తేదీ: 30-12-2022

CPI(ML) రెడ్ స్టార్ పార్టీ ఆధ్వర్యంలో, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మరియు చైర్మన్ గారికి హమాలివాడ రైల్వే గేట్ నుండి కాలినడక దారి ఇప్పించాలని మరియు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లో లైట్స్ ఏర్పాటు చేసి నడకదారి(ఫుట్ పాత్) వెంటనే ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ మాట్లాడుతూ మంచిర్యాల టూ టౌన్ గా పేరు పొందిన హమాలివాడ, గాంధీనగర్, గోపాల్ వాడ, అశోక్ రోడ్, తిలక్ నగర్, దొరగారిపల్లి, రాజీవ్ నగర్, వేములపల్లి నుండి వెళ్లి వచ్చేవారు వీరిలో ముకారాం చౌరస్తా అడ్డా కూలీలు మరియు వర్తక వాణిజ్య రంగాలలో పనిచేసే మహిళలు, యువతులు వేల సంఖ్యలో ఉన్నారు వీరి భద్రతకై రైల్వే గేట్ ద్వారా కాలినడకన వెళ్లడానికి దారి ఇవ్వవలసిందిగా కోరుతున్నాం.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లో లైట్స్ సౌకర్యం లేకపోవడం ఆటోలు, బైక్స్, కారులు, స్కూలు బస్సులు, ట్రాక్టర్స్ వివిధ రకాల వాహనాలతో రద్దీగా ఉండి నడక నడిచే వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వర్తక వాణిజ్య రంగాలలో పనిచేసే మహిళలు రాత్రి సమయంలో వారి ఇంటికి వచ్చేవేళలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఎదురుగా ఉన్న వైన్ షాప్ వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది వెంటనే అక్కడి నుండి వైన్ షాప్ తొలగించాలి.

మరియు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో ఫుట్ పాత్ఏర్పాటు చేసి లైట్స్ సౌకర్యం కల్పించవలసిన బాధ్యత మీ పైన ఉంది అని తెలియజేస్తున్నాం. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. అఖిల భారత విప్లవ మహిళా సంఘం (AIRWO) మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు తాటికొండ రమాదేవి. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల సదానందం.



విప్లవ అభినందనలతో

జాడి దేవరాజ్.

మంచిర్యాల జిల్లా కార్యదర్శి

సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ

సెల్ నెంబర్:9553342686.

## లిటిల్ జాదూ కపూర్

ఔరంగాబాద్ వచ్చాను. NCQC-2022లో రెండు అవార్డులు వచ్చాయి. ఆనందమే కానీ అంతకంటే ఆనందకరమైన సంఘటన, మనసుకు సంతృప్తి ఇచ్చిన సంఘటన మరోకటి జరిగింది. ప్రెజెంటేషన్ అయ్యాక రిజల్ట్ కోసం చూస్తూ టీ తాగడానికి బయటికి వచ్చాను. టీ తాగుతుండగా ఓ చిన్న కుర్రాడు వచ్చి నేను మాజిక్ చేస్తాను, ఆకలేస్తుంది, పది రూపాయలు ఇవ్వండిసార్ అన్నాడు.   ఎందుకో తనని చూస్తే చాలా జాలనిపించింది. అక్కడ ఉన్న తినుబండారాలు చూపిస్తూ 'ఏం కావాలో తిను' అన్నాను. నా! సార్, "మాకో లేజానా" అన్నాడు. చాలా బాధగా అనిపించింది. 'తేరా బాప్ క్యా కర్ రై అన్నాను. మర్ గయా సార్! అన్నాడు. గుండె మెళిపెట్టినట్టు అనిపించింది. నాతోరా! నేను చెప్పిన చోట మేజిక్ చెయ్యి, డబ్బులు వస్తాయి, 'రాకపోతే నేను వంద రూపాయలు ఇస్తా' అన్నాను. ఆశగా నాతో వచ్చాడు. ఫుడ్ కోర్టు దగ్గరకు తీసుకుని వెళ్తూ .. నీ పేరేంటి అన్నాను! ఏదో కపూర్ అన్నాడు. నీకు నాన్న లేడా? న్నాను. లేడు, అన్నాడు. మరి అమ్మ? అన్నాను. ఏదో మరాఠీ లో చెప్పాడు. ఆమె నడవలేదు అని అర్థమైంది.  అక్కడ ఉన్న వారితో ' ఈ కుర్రాడు గురించి టూకీగా పరిచయం చేస్తూ ఆత్మాభిమానంతో బతకాలనుకుంటున్నాడు. మేజిక్ చేస్తాడట, రిజల్ట్స్ వచ్చేలోపు సరదాగా చూడండి' అన్నాను. ఓ వందమంది వరకు పోగయ్యారు. ఆకుర్రాడు తన చిట్టి చేతులు చిత్రంగా తిప్పుతూ కేవలం రెండు రూపాయి బిల్లలు, సైకిల్ బెల్ సైజులో ఉండె రెండు కప్పులు, ఓ మూడు గోలీకాయలాంటి తో షో చేసాడు. నీలం రంగు నాళాకి వాడే అడుగు పొడవున్న అర ఇంచి పైపును మెజీషియన్ మంత్రదండంలా వాడుతూ నా చేతిలో రూపాయి ఉంచిన రూపాయి మాయం చేసి నా పేంటు కిందనుండి రప్పించాడు. గోళీలు కప్పుల కింద ఉంచి వాటిని మాయం చేసి అక్కడున్న మహిళ హేండ్ బేగ్ నుంచి తీసాడు. ఒలా ఓ అరగంట సేపు అందర్నీ ఆనంద పరచాడు. నేను ముందుగా వంద రూపాయలు ఇచ్చాను. అందరూ ఆనందంగా చప్పట్లు కొట్టి ఎవరికి తోచిన డబ్బులు వారిచ్చారు. బాగానే పోగయ్యాయి. వాడు ఆనందంగా కృతజ్ఞతతో నావైపు చూసాడు. వాడ్ని దగ్గరకు తీసుకుని హేపీనా? అన్నాను. దండం పెట్టబోతుంటే వద్దని పి.సి. సర్కార్ అంత గొప్పవాడివి కావాలి అన్నాను. అలాగే అన్నాడు నవ్వుతూ.  వాడితో ఫోటో దిగాను. నాకు ఇక్కడ జరిగిన కన్వెన్షన్ లో రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులు వచ్చాయి. ఆనందంగానే ఉంది కానీసంఘటన చిన్నదే అయినా ఇది అవార్డులు తీసుకోవడం కంటే ఎక్కువ ఆనందాన్నిచ్చింది. ఆ చిన్నారి జాదు (మెజిషియన్) తన ఆత్మాభిమానం కాపాడుకుంటూ పి.సి. సర్కార్ అంత గొప్పవాడు కావాలని ఆశిద్దాం.



శరత్ మార్పు-మానవ హక్కుల వేదిక నాయకుడు, ప్రజా తంత్ర విద్యార్థి (DSO)పూర్వ విద్యార్థి. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమ నాయకులు.





CPI (ML) Red Star

CPI (ML) Red Star

CPI (ML) Red Star

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) యొక్క మనువాద హిందుత్వ సైద్ధాంతిక ప్రాతిపదిక వ్యతిరేకంగా డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 25 2022 వరకు జాతీయ ప్రచారాన్ని నిర్వహించండి ! ఆ ప్రచారాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయండి !**

ప్రియమైన ప్రజలారా...!

2014 మధ్యలో మోడీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి, ప్రపంచంలోనే అత్యంత దీర్ఘకాలంగా నడుస్తున్న మరియు అతిపెద్ద ఫాసిస్ట్ సంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ (ఆర్.ఎస్.ఎస్.) భారతదేశాన్ని ఒక హిందూ దేశంగా మార్చడానికి ఒక క్రమబద్ధమైన మరియు స్థిరమైన పద్ధతిలో దాడి చేసే పనిలో నిమగ్నమై ఉంది. దీని సైద్ధాంతిక ప్రాతిపదిక మనుస్మృతి దళితుల పట్ల, మహిళల పట్ల అమానుషంగా స్వేచ్ఛ స్వాతంత్రం లేని వారుగా వ్యవహరించింది. మరియు ముస్లింలకు పౌరసత్వం మరియు మానవ హక్కులను తిరస్కరించారు. ముఖ్యంగా 2019 నుండి మోడీ హయాంలో, భారతదేశం కూడా "మోడినోమిక్స్" యొక్క క్రూరమైన త్వరణాన్ని చూస్తోంది. ఈ రోజు క్రోని (ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారి విధానం) క్యాపిటలిజం యొక్క భారతీయ వెర్షన్ మరియు అఖిల భారత స్థాయిలో పూర్తి స్థాయి కార్పొరేట్-కాషాయ ఫాసిజం యొక్క బహుళ-డైమెన్షనల్ ఆవిష్కరణకు అంకురార్పణ చేసింది.

ఈనాడు కాషాయ నయా ఫాసిజం కింద, మొత్తం సమాజం భయానక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. విపరీతమైన విభజన విధానాల ద్వారా మరియు ప్రేరేపణల ద్వారా ప్రజల మధ్య పరస్పర ద్వేషపూరిత వాతావరణం ఏర్పడి దళితులు మరియు మైనారిటీలలో అభద్రతా భావానికి దారి తీసింది. రాజ్యాధికారం మద్దతుతో, ఆర్.ఎస్.ఎస్ భారతదేశంలోని అన్ని రాజ్యాంగ మరియు పరిపాలనా సంస్థలను కాషాయికరణ చేయడంతో పాటు సామాజిక జీవితంలోని ప్రతి అంశానికి దాని సామ్రాజ్యాన్ని విస్తరణ చేయడంలో విజయవంతం అయ్యింది. 2019 మధ్య నుండి అంటే మోడి-2 హయాంలో, హిందుత్వ దాడి మరింత ఊపందుకుంది. రెండోసారి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని రద్దు చేయడం, తద్వారా కాశ్మీర్‌ను ఒకవైపు ముక్కలుగా చేసి, మరోవైపు బలవంతంగా భారత యూనియన్‌లో విలీనం చేయడంతో మొదలైన ఫాసిస్ట్ ఎత్తుగడల పరంపరను మోదీ ప్రారంభించారు. పేరుకు నామ మాత్రంగా లౌకిక వాదాన్ని ఉల్లంఘిస్తూ, బాబ్రీ మసీదు స్థలంలోనే రామమందిర నిర్మాణానికి మోదీ స్వయంగా పునాది వేశారు. ఆ తర్వాత సిఏఏ ముస్లింలకు పౌరసత్వ హక్కుల విషయంలో వివక్ష చూపింది. మరియు తద్వారా వారిని రెండవ తరగతి పౌరులుగా చేసింది. తదుపరి చర్య నూతన విద్యా విధానం 2020 ద్వారా విద్యను కాషాయికరణ మరియు కార్పొరేటీకరణ చేయడం, రాష్ట్రాలపై హిందీ మరియు సంస్కృతాలను అధికం చేయడం మరియు చరిత్ర మరియు సంస్కృతిని వక్రీకరించడం మరియు వర్గీకరణ చేయడం చేస్తున్నారు. నిస్సందేహంగా, బహుళజాతి, బహుభాషా, బహుళ సాంస్కృతిక, బహుళ జాతి మరియు బహుళ-మత భారతదేశాన్ని మెజారిటీ హిందూరాష్ట్రంగా మార్చడమే వారి ఎజెండా.

నేడు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో హిందూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడానికి మరియు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాషాయ వర్గానికి రంగం సిద్ధం చేసేందుకు ఆర్.ఎస్.ఎస్. మరియు బి.జె.పి. పాలనలో ఇటువంటి హిందుత్వ వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించింది. ఉదాహరణకు, అక్టోబర్ చివరి వారంలో సమావేశమైన రాష్ట్ర హోంమంత్రుల చింతన్ శివిర్‌లో, నిబంధనలను ఉల్లంఘించి పాన్-ఇండియన్ పోలిసింగ్‌ను సూపర్ ఇంపోజ్ చేయడంపై తమ వాక్చాతుర్యంతో మెజారిటీ ఎజెండాను మరింత రెచ్చగొట్టడానికి అమిత్ షా మరియు నరేంద్ర మోడీ ఇద్దరూ తమ పెద్ద ఎత్తున ప్రయత్నం చేశారు. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లోని రాష్ట్ర జాబితా మరియు 2024 నాటికి ప్రతి రాష్ట్రంలో జాతీయ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఎన్.ఐ.ఏ) కార్యాలయాన్ని ప్రారంభించే ప్రణాళికతో సహా క్రూరమైన ఎన్.ఐ.ఏ. మరియు "ఉపా" చట్టాలను మరింత బలోపేతం చేయడం. తీవ్రవాదంపై పోరాటం పేరుతో "ఒక డేటా, ఒక ప్రవేశం వంటి అనేక ఆలోచనలు", "ఒక దేశం, ఒకే పోలీసు యూనిఫాం" మొదలైన వాటిని కూడా ముందుకు తెచ్చారు, దానితో పాటు క్రమపద్ధతిలో ఇస్లామోఫోబియాను వ్యాప్తి చేయడం మరియు ముస్లింలను శత్రువులుగా చిత్రీకరిస్తున్నారు. ఇప్పుడు ఈ కాషాయ దాడి శ్రేణిలో తాజాగా యూనిఫాం సివిల్ కోడ్ మరియు ఎకనామిక్ వీకర్ సెక్షన్ రిజర్వేషన్లు చేర్చారు. సహజంగానే, డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ విశదీకరించిన రాజ్యాంగబద్ధమైన కుల ఆధారిత రిజర్వేషన్ లక్ష్యం సామాజిక జీవితంలోని ప్రజా రంగాలలో అగ్రవర్ణాల దాడి నుండి అణగారిన కులాలను రక్షించడం కొరకు ఉద్దేశించినది. అయితే, సుప్రీం కోర్టు ఇటీవల ఆమోదించిన 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థిక రిజర్వేషన్‌ను చేర్చడం, ద్వారా, బ్రాహ్మణీయ అగ్రవర్ణాలు వారు అంటరాని వారిపై మరియు అణగారిన కులాలపై చేసిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి ఉద్దేశించిన కుల ఆధారిత రిజర్వేషన్‌ను మోదీ పాలన అణగదొక్కింది.

ఈ నేపథ్యంలోనే సి.పి.ఐ. (ఎమ్.ఎల్.) రెడ్ స్టార్ డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 25 వరకు తీవ్రతం అవుతున్న ఆర్.ఎస్.ఎస్. నయా ఫాసిజానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్త రాజకీయ ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది. డిసెంబర్ 6వ తేదిన బాబ్రీ మసీదును కాషాయ దుండగులు కూల్చివేసిన తేదిని సూచిస్తుంది. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి కూడా, అయితే డిసెంబర్ 25న అంబేద్కర్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) ఫాసిజం యొక్క సైద్ధాంతిక పునాది అయిన మనుస్మృతిని దహనం చేసిన రోజు. మనువాది హిందుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ రాజకీయ ప్రచారాన్ని విజయవంతం చేయాలని అన్ని అభ్యుదయ-ప్రజాస్వామ్య వర్గాలతో కలిసి లౌకిక, దేశభక్తి కలిగిన ప్రజలు, కార్మిక వర్గం, రైతులు మరియు అణగారిన వారందరికీ మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇంక్విలాబ్ జిందాబాద్ - శ్రామిక ప్రజల ఐక్యత వర్ధిల్లాలి ! శ్రామిక ప్రజల సంస్కృతి వర్ధిల్లాలి !
ప్రజల శత్రువైన, కార్పోరేట్ కాషాయ ఆర్.ఎస్.ఎస్. మనువాద ఫాసిజం నశించాలి !

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు-లెనినిస్టు) రెడ్‌స్టార్**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి

ప్రచురణ కర్త : కొల్లిపర వెంకటేశ్వర రావు రాష్ట్ర కార్యదర్శి - సెల్ : 7013157579

అపుడు కాదు, ఇపుడే


నా మరణ వార్త విన్నాక
నేనిక లేనని తెలిశాక
నా ఇంటివైపు అడుగులేస్తావ్
విషాదాశ్రువులు వర్షిస్తాయ్
నీవు వేసే పుష్పగుచ్ఛాలు
నీవు చెప్పే నాలుగు మాటలు
అదంతా నాకు కనపడదు
అవేవీ నాకు వినపడదు
అందుకే ఇపుడే కల్సికూర్చుందాం
మరింత సమయం గడుపుదాం
ఇపుడే నావైపు చూడు, మాట్లాడు
కలసి మెలసి మెలుగుదాం నేస్తమా

- పొందూరు శ్రీనివాస్


చిన్నదయినా, పెద్దదయినా
కరపత్రం గట్టిగానే అరుస్తుంది
ప్రజలారా, ఆప్యాయంగా పిలుస్తుంది
కామ్రేడ్స్, అని భుజం తడుతుంది
వీధి, బస్టాండ్, స్టేషన్, ఫ్యాక్టరీలో
పావురమై నీ చేతిలో వాలుతుంది
న్యాయం, చట్టం, అణచివేత గూర్చి
కందిరీగలా గోలచేసి కుడుతుంది
నీకు తెలియని బంధాలను
లాగి లాగి నిను కుదుపుతుంది
కరపత్రానికి జెండా, అజెండా ఉంటాయి
అజెండాలో చేరి, జెండా మోసేలా చేస్తాయి


- పొందూరు శ్రీనివాస్.

## 26 డిసెంబర్ - మావో జయంతి











"నిజమైన మార్క్సిస్టులకు తెలుసు"
రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకోవడం అన్న మాటను వదిలివేసినట్లయితే పార్టీ ఇంకెంతమాత్రం విప్లవ పార్టీగా ఉండదని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. అప్పుడు అది పేరుకు విప్లవ పార్టీగా ఉన్నప్పటికీ, వాస్తవానికి బూర్జువా సంస్కరణవాద పార్టీగా మారిపోతుంది." -మార్క్స్

పాఠకులకు విజ్ఞప్తి:

Red Star ఇంగ్లీష్ మాస పత్రికకు
చందాదారులుగా చేరండి మరియు చేర్పించండి



# Red Star
## Platform for Communist Revolutionaries

Organ of CPI (ML) Red Star Vol. 21 July 2020 Issue 4

EDITORIALS

### AS MILITARY, DIPLOMATIC LEVEL TALKS FAILED, POLITICAL LEADERSHIP SHOULD INTERVENE

COMPATRIOTS, FRIENDS AND COMRADES, our party, CPI (ML) Red Star from its proletarian internationalist positions, has repeatedly called for peaceful settlement of the border dispute between India and China and with other countries, which are leftovers from the colonial days through bi-lateral discussions with neighbourly spirit. But contrary to earlier reports, the border conflict has become more serious, with the air force of both sides also active in the region. Meanwhile there were reports that Indian Navy is asked to intervene if Chinese vessels are sighted in nearby seas. The Chinese spokespersons are repeatedly claiming that Galwan Valley belongs to them. India has repeatedly rejected it, and asks Chinese troops to withdraw from the disputed areas in the valley. The standoff started from the first week of May when Chinese troops were sighted there, according to Indian army. Then there were series of discussions up to corps commander level and it was told on 5th June that an agreement on de-escalation and disengagement is arrived at and it will be completed soon. On 12th June the Army chief said at Dehra Dun that disengagement is progressing well.

But on 16th June afternoon there were reports of death of two Indian jawans and an officer in the disputed area occupied by Chinese. By 9 pm the tally became one officer and 19 jawans, but all others of the battalion safe. Next day it was told 76 jawans were also injured, of them four seriously. Then we heard four officers and six jawans were handed over by the Chinese troops. There was absolutely no transparency even in such important questions. Meanwhile mud-slinging between BJP and Congress started on whether Indian area is under Chinese, and who surrendered to China more, which is still continuing in new forms. On 18th the external affairs minister of India told his Chinese counterpart that the Chinese troops had entered on the Indian side of Galwan Valley and tried to erect structures leading to the 15th clash.

But, in the 19th June all party meeting, after reports of defense and foreign ministers and queries raised by Congress and other parties, without answering any of the queries, surprising everybody present, PM Modi categorically stated that "nobody entered our territory and captured any post!" It was his conscious move to confuse the discussion without giving out facts. The Chinese side quoted Modi to justify their claim to Galwan Valley. On 20th, Indian side came out with an explanatory note rejecting Chinese claim and defending Modi's statement saying "it was on the situation after the clash". LAC has become very tense, with fears of new flare ups. Reports of tension in other hot spots also started coming out. On 22nd before going to Moscow, the defense minister Rajnath Singh issued a hawkish statement, if China acts, give fitting reply. Though their counterparts from China also were at Moscow, neither he, nor the foreign minister who attended the tripartite meeting with Chinese and Russian foreign ministers tried to take up the border question at political level.

After 23rd meeting of corps commanders, again reports came that consensus on disengagement is arrived at, but no time frame. On 25th diplomatic level discussion took place in which both sides agreed to implement the de-escalation. But latest reports from both sides show that the situation is becoming worse. Meanwhile, Phulwama style statements are issued by Modi that the blood of Bihari jawans will not go in vain, trying to incite Bihari pride to help him win the coming assembly elections there. As the satellite pictures of Chinese still occupying the post where the clash coming out, Modi is on the defensive! BJP is trying to overcome it by strengthening its "China Boycott" campaign, and digging deep in to Congress history to attack it.

As BJP as well as Congress are reducing the debate on the border question to who surrendered more to Chinese and mobilization of forces on both side increasing, there is a real danger of a flare up, with

1

రెడ్ స్టార్, ఇంగ్లీష్ పత్రిక సంవత్సర చందా 200/'-, జీవిత చందా 2000/-, విడిప్రతి20/-

చందా కట్టుటకు బ్యాంకు వివరాలు:

CPI (ML) Red Star, Corporation Bank, Nawada Branch, New Delhi. Account Number: 510101002779667 IFSC Code:  CORP0001312 Redstar, C – 141, Sainik Nagar, New Delhi – 110059. Phone: 09582950680

CPI (ML) Red Star కేంద్ర కమిటీ కి విరాళాలు ఇవ్వండి! ప్రజా ఉద్యమాలకు సహకరించండి!

CPI(ML) RED STAR

విరాళాలు ఇచ్చుటకు బ్యాంకు వివరాలు:

CPI (ML) Red Star, Corporation Bank, Nawada Branch, New Delhi.

Account Number: 510101002779667
IFSC Code:  CORP0001312

జాతీయ ప్రధాన కార్యదర్శి



కామ్రేడ్ పి జే జేమ్స్

CPI (ML) REDSTAR అఖిల భారత ప్రధాన కార్యదర్శి

CPI ML
రెడ్ స్టార్
ఆంధ్రప్రదేశ్